సమాచారం

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాంగోపాల్‌పేట్: పాటిగడ్డ, జమిస్తాన్‌పూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు.
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు.. కిమ్స్ సంజీవయ్యపార్కు, యోగీబీర్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలు. మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు బుద్దా భవన్ ప్రాంతం. మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు అంబేడ్కర్‌నగర్, డబుల్ బెడ్‌రూమ్, జస్తా హోటల్, మోక్ష హోటల్, సుందరం మోటర్స్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాలు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సంజీవపురం ఫీడర్ పరిధిలోని మధురానగర్, ఎస్‌ఆర్ ఆస్పత్రి, సంజీవపురం, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు బలరాం కాంపౌండ్, సంధ్య హోటల్, హెరిటేజ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో..

కంటోన్మెంట్: ఫీడర్ల మరమ్మతులు, చెట్ల తొలగింపు కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మహేంద్రా హిల్స్ ప్రాంతం. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్ర 5 వరకు రైల్వే కాలనీ, నెహ్రూ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

రేపు సామూహిక అక్షరాభ్యాసం

రాంగోపాల్‌పేట్: వసంత పంచమి సందర్భంగా ఈ నెల 26వ తేదీన సికింద్రాబాద్ సోమసుందరం వీధిలోని కొత్త ఎల్లయ్య మెమోరియల్ హైస్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు కొత్త ఝాన్సీరాణి తెలిపారు. బడీడు పిల్లలను పాఠశాలకు పంపడానికి ముందు ఆలయంలో అక్షరాభ్యాసం చేయించడం శుభదాయకమని భావిస్తుంటారని అందుకే పిల్లలతో వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించుకోవాలని సూచించారు. అక్షరాభ్యాసానికి అవసరమైన పూజ సామాగ్రిని ఉచితంగా తామే సమకూరుస్తామన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు 25వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

క్లుప్తంగా

ప్రశాంతంగా టైప్ రైటింగ్ పరీక్షలు


మసూద్ అలీ

లాలాపేట: తెలంగాణ సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టైప్ రైటింగ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలంగాణ టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ అండ్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ మసూద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21, 22 తేదీల్లో జరిగిన ఇంగ్లిష్, తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లో టైప్ రైటింగ్ జూనియర్ గ్రేడ్, లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలకు మొత్తం 7500 మంది అభ్యర్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. మారేడుపల్లి మండలం పరిధిలోని సికింద్రాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో అత్యధిక మంది విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాశారన్నారు.

నియామకం


మాధవికి పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా ప్రొ మాధవి నియమితులయ్యారు. మంగళవారం అసోసియేట్ ప్రొఫెసర్ జె. వెంకటేశ్వర్ రావు, రీసెర్చ్ స్కాలర్ యస్.వెంకట్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.. గతంలో నిజాం కళాశాలలో జంతుశాస్త్రం హెడ్‌గా, కళాశాల తొలి మహిళా కంట్రోలర్‌గా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఉపాధికి బాటలు వేస్తూ వారి కలల సాకారానికి అధ్యాపకులు, ఉద్యోగుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతానన్నారు.

శుభాకాంక్షలు

లాలాపేట: మహంకాళి జిల్లా బీజేపీ ముషీరాబాద్ లీగల్ సెల్ కన్వీనర్ తరుణ్ రాజ్‌ను మంగళవారం నేతలు వీరన్న, దిలీప్‌కుమార్, భాస్కర్‌గిరి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

భారీ భవన నిర్మాణాలకు మార్గం సుగమం

- వచ్చేనెలలో పనులు ప్రారంభం
- విద్యానగర్‌కు డిగ్రీ కళాశాల బదలాయింపు
- మోడల్ స్కూల్లో పాఠశాల, జూనియర్ కళాశాలల తరగతులు


పాఠశాల, కళాశాలల కోసం నిర్మించనున్న భవన నమూనా చిత్రం


సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో మూడు భారీ అభివృద్ధి పనుల ప్రారంభం కోసం మార్గం సుగమం అవుతుంది. ఫిబ్రవరి మొదటి వారంలో పాఠశాల, కళాశాలలు, ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులకు ప్రారంభోత్సవాలు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఇక్కడ మూడు భారీ భవన సముదాయాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రోజుల క్రితమే నిధులు విడుదల చేసింది. పనులు ప్రారంభించేందుకు తరగతుల నిర్వహణ, వైద్య సేవల కొనసాగింపు కోసం ప్రత్యామ్నాయ భవనాల కోసం ఎమ్మెల్యే, శాసనసభ డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావుగౌడ్ నేతృత్వంలో మూడు నెలల సాగించిన అన్వేషణ ఓ కొలిక్కి వచ్చింది.

రూ.30 కోట్లు మంజూరు..

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల, సమీపంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి డిప్యూటీ స్పీకర్ ప్రత్యేక చొరవతో రూ.30 కోట్లు మంజూరు చేయించారు. ఇంత వరకు పరిస్థితి బాగానే ఉన్నప్పటికీ కొత్త భవనాలు నిర్మించాల్సిన స్థలాల్లోనే పాత భవనాలు కొనసాగుతున్నాయి. పాత పాఠశాల భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలంటే అక్కడి పాత భవనాన్ని కూల్చక తప్పదు. పాఠశాల, కళాశాల తరగతులు, ఆసుపత్రి సేవల కొనసాగింపు కోసం నియోజకవర్గం పరిధిలోని పలు భవనాలను పరిశీలించారు.

విద్యానగర్‌కు డిగ్రీ కళాశాల..

సీతాఫల్‌మండిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులను విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలోకి మార్చుతున్నారు. విద్యానగర్‌లో కొత్తగా నిర్మించిన భవన సముదాయంలో అక్కడి డిగ్రీ తరగతులు నడుస్తున్నాయి. పక్కనే ఉన్న పాత భవనం ఖాళీగా ఉండడంతో సీతాఫల్‌మండి డిగ్రీ కళాశాల తరగతులను విద్యానగర్‌కు బదలాయిస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి విద్యానగర్‌లోనే తరగతులు కొనసాగిస్తామని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రాగణంలోని మోడల్ స్కూల్‌కు సీతాఫల్‌మండి ఉన్నత పాఠశాల తరగతులు, జూనియర్ కళాశాల తరగతులను బదలాయించేందుకు ఓయూ యంత్రాంగం సంసిద్ధత వ్యక్తం చేసింది. అధికారిక ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.


ప్రత్యామ్నాయ వైద్యసేవలకు పరిశీలనలో ఉన్న మెట్టుగూడలోని ఓ ప్రభుత్వ భవనం

రెండు దఫాలుగా సమావేశం

ఓయూ వీసీతో రెండు దఫాలుగా సమావేశమైన డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఏడాది కాలం పాటు సీతాఫల్‌మండి పాఠశాల, జూనియర్ కళాశాల తరగతులను మోడల్ స్కూల్ తరగతి గదుల్లో కొనసాగించేందుకు ఒప్పించారు. మోడల్ స్కూల్ తరగతులు మినహా మిగిలిన గదుల్లో పాఠశాల, కళాశాల తరగతులకు గదులు సరిపోకపోతే మరో భవనం కోసం కూడా అన్వేషిస్తున్నారు. త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్లు సమాచారం.

ఆర్టీసీ భవనాల్లో ఆసుపత్రి..

కొత్త ఆసుపత్రి భవనం నిర్మించనున్న సీతాఫల్‌మండి కుట్టివెల్లోడి ఆసుపత్రిలో ప్రస్తుతం వైద్యసేవలు కొనసాగుతున్నాయి. వీటిని తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రిలోకి బదలాయించేందుకు తొలుత సన్నాహాలు చేశారు. ఆర్టీసీ అధికారులు, అమాత్యుల అనుమతి కోసం డిప్యూటీ స్పీకర్ లేఖలు రాశారు. ప్రత్యామ్నాయంగా మెట్టుగూడ డివిజన్ రైల్వే ఆసుపత్రి సమీపంలోని మరో ఆర్టీసీ భవనాన్ని కొన్ని రోజుల క్రితం పద్మారావుగౌడ్‌తోపాటు సంబంధిత అధికారులు సందర్శించారు. నిరుపయోగంగా ఉన్న సదరు భవనంలో తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు పునరుద్ధరించి వైద్య సేవలు కొనసాగించేందుకు ఒక నిర్ణయానికి వచ్చారు. ఆర్టీసీ అధికారుల నుంచి అనుమతులు వస్తే ఈ భవనంలో వైద్యసేవలు కొనసాగుతాయి.

భవన నిర్మాణాల వ్యయం
విద్యసంస్థల భవనం: రూ.29.75 కోట్లు
ఆసుపత్రి భవనం: రూ. 12 కోట్లు

సాయంత్రం రెక్కీ.. అర్ధరాత్రి చోరీ


వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్


చోరీకి యత్నిస్తున్న మనోహర్

ఏటీఎంల దోపిడీకి యత్నించి విఫలమైన దొంగల రిమాండ్

లాలాపేట: ఏటీఎం చోరీలకు యత్నించిన ముగ్గురు దొంగలను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మంగళవారం పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాచిగూడ ఏసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. నల్గొండ మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన ముక్కపాటి మనోహర్(22) ఉప్పల్ ప్రాంతంలో ఉంటూ రాపిడో టూ వీలర్ నడుపుతున్నాడు. ఉప్పల్ చిలుకానగర్ ప్రాంతానికి చెందిన టి. దీపక్(18), ఇంటర్ పూర్తి చేశాడు. వీరితో పాటు మరో మైనర్ ఇంటర్ చదువుతున్నాడు. ముగ్గురు కలిసి ఈ నెల 13న అర్ధరాత్రి హబ్సిగూడలోని ఇండియన్ ఓవర్‌సీస్ ఏటీఎంలో చోరీకి యత్నిస్తుండగా అలారం మోగడంతో పారిపోయారు. కాసేపటి తర్వాత ఉప్పల్, నాచారం, చిలకలగూడ తదితర ప్రాంతాల్లో వివిధ బ్యాంకుల ఏటీఎంలలో చోరీకి యత్నించి విఫలమయ్యారు. ఈ నెల 23న చోరీ చేయడానికి రెక్కీ నిర్వహించేందుకు యాక్టీవాపై ముగ్గురూ వెళ్తుండగా హబ్సిగూడ వద్ద వాహనాల తనిఖీల్లో ఓయూ పోలీసులకు పట్టుబడ్డారు. వారిని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వారి నుంచి ఓ ద్విచక్ర వాహనం, 5 సెల్ ఫోన్లు, దొంగతనానికి వినియోగించే కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదుతో..

హబ్సిగూడలోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజర్ మాధవి ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజీలో రికార్డయిన ముగ్గురి ఫొటోల ఆధారంగా వారిని పట్టుకున్నారు. ర్యాపిడో బైక్ నడుపుతున్న మనోహర్ సాయంత్రం దీపక్, మరో మైనర్‌తో కలిసి రెక్కీ నిర్వహిస్తారు. అర్ధరాత్రి దాటాక చోరీలకు పాల్పడేలా ప్లాన్ చేసుకున్నారు. జల్సాలకు అలవాటు పడ్డ ఈ ముగ్గురు డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో గతంలో మనోహర్‌పై దొంగతనం కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. ఆంజనేయులు, అడ్మిన్ ఎస్సై లక్ష్మీనారాయణ, భిక్షం, క్రైం సిబ్బంది సునీల్ దత్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా


పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సాయన్న

రాంగోపాల్‌పేట్: కంటోన్మెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే సాయన్న అన్నారు. మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేడ్కర్‌నగర్‌లో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులను మంగళవారం ఆయన కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మోండా మార్కెట్ డివిజన్‌లోనే రూ. కోట్లు వెచ్చించి డ్రైనేజీ, మంచి నీటి, రోడ్లతో పాటు పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిధుల కొరత ఏ మాత్రం రాకుండా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ శ్రీనివాస్, తేజ్ పాల్, పిట్ల నగేష్, సంతోష్, అజయ్, రౌతు రాజయ్య, నారాయణ పాల్గొన్నారు.

అంధత్వరహితమే కంటివెలుగు లక్ష్యం


కంటి వెలుగును ప్రారంభించిన కొలను లక్ష్మీబాల్‌రెడ్డి

సనత్‌నగర్: అంధత్వరహితమే కంటి వెలుగు లక్ష్యమని సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని దాసారం బస్తీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఆమె కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు యావత్ భారతావనికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తూ ఆర్థికంగా కుంగిపోతున్నారని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా పేదలపై ఆర్థికభారం పడకుండా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా కంటి అద్దాలు, శస్త్ర చికిత్స కూడా చేస్తోందన్నారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ డాక్టర్ సౌమ్య, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, యాదగిరి, రమేష్‌గౌడ్, హరీష్, శంకర్, మీర్జా ఖలీల్ బేగ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

సనత్‌నగర్: చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడంతో పాటు కుటుంబ సభ్యులను కూడా చైతన్యపర్చాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు అన్నారు. బేగంపేటలోని హీరో ట్రాఫిక్ ట్రైనింగ్ పార్కు వద్ద మంగళవారం వెస్ట్‌మారేడ్‌పల్లి గీతాంజలి హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా జీబ్రా మార్కింగ్‌ల గురించి విద్యార్థులు స్పష్టంగా తెలుసుకోవాలన్నారు. కదులుతున్న బస్సు ఎక్కడం, దిగడం చేయరాదని, రోడ్లపై ఏర్పాటు చేసిన హెచ్చరిక సంకేతాలు, సమాచార సంకేతాలను తప్పకుండా అనుసరించాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు పోలీసుల సహాయం తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆనంద్, సిబ్బంది రాజేష్, సుమన్‌కుమార్, సేఫ్టీ ట్రైనర్లు శ్రావణ్, భార్గవి పాల్గొన్నారు.


ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న శంకర్‌రాజు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బన్సీలాల్‌పేట్: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు అన్ని విధాలా అవకాశాలు కల్పించినట్లయితే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతారని వక్తలు పేర్కొన్నారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ పొట్టి శ్రీరాములు నగర్ డబుల్ బెడ్రూమ్ ప్రాంగణంలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ అధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ కె. హేమలత, జీహెచ్‌ఎంసీ యూడీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నీరజ, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కౌముది మాట్లాడారు. ఇలాంటి శిక్షణ బస్తీ మహిళల్లో ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతాయన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ఆత్మవిశ్వాసంతో ఎదో చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతూ అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు సాయి రాజ్, బస్తీవాసులు పాల్గొన్నారు.


కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత

రేపటి నుంచి కోటి కుంకుమార్చన

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 5 వరకు కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నామని ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్చకులు రామతీర్థ శర్మ, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కామేష్‌లతో కలిసి వివరాలు వెల్లడించారు. 26వ తేదీ ఉదయం 9గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జ్యోతి ప్రజ్వలనతో కోటి కుంకుమార్చన ప్రారంభించి అమ్మవారికి 108 కిలోల పసుపు, కుంకుమలు అందించి పూజలు ప్రారంభిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పూజాది కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ పూజల్లో బ్రాహ్మణ ముత్తైదువకు అమ్మవారు ఆవహించగా సుహాసిని పూజలు చేస్తారని ఇందులో పాల్గొనే వారు రూ.3501 చెల్లించాలని ఆలయం నుంచి అన్నీ పూజా సామగ్రి సమకూరుస్తారన్నారు.

అజిత్‌కుమార్‌కు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: సూర్యాపేట జిల్లా మోతే మండలానికి చెందిన తాళ్ల పాక అజిత్‌కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ చింత సాయిలు పర్యవేక్షణలో 'స్టడీస్ ఆన్ డెవలప్‌మెంట్ ఆఫ్ క్యాటలిస్ట్ ఫర్ ట్రీట్‌మెంట్ ఆఫ్ టెక్స్‌టైల్ డై ఎఫ్లుయెంట్స్' అనే అంశంపై సమగ్రమైన పరిశోధనా గ్రంథాన్ని ఈయన సమర్పించారు. ప్రస్తుతం అజిత్‌కుమార్ ఓయూలోని టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్(సీ)గా పని చేస్తున్నారు.

కేలండర్ ఆవిష్కరణ


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్: గ్రీన్ సిటీ స్వచ్ఛ ఆటో టిప్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను మంగళవారం శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆవిష్కరించారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో హంసరాజు, పర్శరాములు, పుల్లయ్య, కిరణ్‌గౌడ్, చంద్రశేఖర్, నగేశ్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం తార్నాక డివిజన్ లాలాపేటకు చెందిన సునితకు రూ.1 లక్ష, మెట్టుగూడ డివిజన్ హమాలిబస్తీకి చెందిన శారదకు మంజూరైన రూ.1 లక్ష సీఎం సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన

లాలాపేట: ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన నాలెడ్జ్ అప్టిట్యూడ్ టెస్టు(కేఏటీ)లో తార్నాక శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 6– 0 తరగతి విద్యార్థులకు జరిగిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఒలింపియాడ్ పరీక్షల్లో వైష్ణవి, రిషిక, హేమంత్ నగదు పురస్కారాలు గెలుచుకుకోగా మరో 14 మంది విద్యార్థులు మెడల్స్, 21 మంది సర్టిఫికెట్లు సాధించారని డీన్ మహిపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఎగ్జిక్యూటివ్ డీన్ సనంజీ, కోర్డినేటర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన దేవాలయ వార్షికోత్సవాలు


వార్షికోత్సవంలో పాల్గొన్న పుష్పగిరి శంకరాచార్య

కంటోన్మెంట్: బోయిన్‌పల్లి భావనా కాలనీలోని గణేశ్ దేవాలయ 25వ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడ్రోజుల పాటు సాగిన వార్షికోత్సవంలో జగద్గురు పుష్పగిరి శంకరాచార్య హాజరై బలిదానం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. విద్యా శంకర భారతి స్వామి ప్రవచనాలు అలరించాయి. బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మద మల్లికార్జున్ దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని పూజలు నిర్వహించారు.వార్షికోత్సవంలో పాల్గొని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పూజల్లో దుర్గారెడ్డి, సంపత్ జైన్, శరీన్, నర్సింహ రావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రిపబ్లిక్ డే వేడుకలు

కంటోన్మెంట్: వెస్ట్ మారేడుపల్లిలోని నారాయణ హైస్కూల్ ఈ–కిడ్స్ విభాగంలో మంగళవారం నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణలో అలరించారు. వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో–ఆర్డినేటర్ అంబిక, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఏజీఎం పురుషోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు.


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుదాం


చెత్త సేకరించే డబ్బాలను అందజేస్తున్న డిప్యూటీ మేయర్

లాలాపేట: హైదరాబాద్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అధికారులు కృషి చేయాలని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తార్నాకలోని తన కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు రాంకీ సంస్థ అందించిన వీల్ బీన్స్ చెత్త డబ్బాలను పంపిణీ చేసి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలందరూ పారిశుద్ధ్య కార్మికులకు సహకరించి చెత్తను రోడ్లపై వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మోతే శోభన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ, రాంకీ సంస్థ అధికారులు, ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆందోళనొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

రాంగోపాల్‌పేట్: మినిస్టర్ రోడ్‌లోని కాచిబోలి బస్తీ ప్రజలు ఎలాంటి ఆందోన చెందాల్సిన అవసరం లేదని సికింద్రాబాద్ తహసీల్దార్ శైలజ అన్నారు. మంగళవారం ఆమె కాచిబోలి బస్తీలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. బస్తీ పక్కనే ఉన్న ఆరంతస్తుల భవనం కాలిపోవడంతో అది ఎప్పుడు కూల్చుతారో దాని వల్ల తమ ఇళ్లకు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే ఆందోళన బస్తీ ప్రజల్లో వెంటాడుతూనే ఉంది. మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక చొరవతో ప్రతి రోజు భోజనాలు, వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షిస్తున్నారన్నారు. రెండ్రోజుల్లో భవనంపై అధికారులు ఒక నిర్ణయం తీసుకుంటారని అప్పుడు తమ తమ ఇళ్లలోకి వెళ్లవచ్చన్నారు.


బస్తీ వాసులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శైలజ

LOST DOCUMENT

The General public is hereby informed that I B.Prabhu Lingam, S/o Late B. Anjaneyulu R/o Kukatpally, Medchal-Malkajgiri T.S-85 do hereby inform that, On 20/01/2023 at around 11:00 am, I went to meet my advocate at Sec-Bad C.C.C. for legal opinion , as per my advocate instruction went to a get a Xerox copy of my original sale deed and after obtaining the Xerox copies, I found the original Sale Deed No. 2581/19 is missing/lost, if the same is found please return to under sign person or call :9290148848 the person suitably rewarded.

IN THE HIGH COURT OF KARNATAKA, KALABURAGI BENCH, KALABURAGI
RSA No. 697 OF 2007

Hanmantha S/o Kallappa Talwar, Age: 52 Years, Occ: Agriculture, R/o Nagaidlai, Taluk: Chincholi, District: Kalaburagi-585307.
And Another ...Appellants
(By Sri Hema L.K, Advocate)
V/S
Tippanna S/o. Madappa Talwar Since Deceased through LRs.
1) Bakkappa S/o Tippanna Talwar, Age: 45 Years, Occ: Agriculture, R/o Lalagudda - Secunderabad (A.P.) - 500 017.
And Other ...Respondents
To Respondent No.2 (1)
Bakkappa S/o Tippanna Talwar, Age: 55 Years, Occ: Agriculture, R/o Lalagudda - Secunderabad (A.P.).
Appeal from the Judgment/ Award/ Order/ Decree Dated-03.02.2007 passed in R.A.No.4/2006 on the file of the Civil Judge, (Sr.Dn.), Chincholi allowing the appeal and setting aside the Judgment and Decree dated 06.12.1997 passed in O.S.No.81/1989 on the file of the Civil Judge (Jr.Dn.), Chincholi.
Whereas the above named appellant has preferred I.A No.1/2022, praying this Court to condone the delay of 5349 days in filing the LR's application, I.A.No.02/2022 for setting aside the abatement against deceased Respondent No.2 and I.A.No.03/2022 for Bringing the proposed LR's of deceased Respondent No.2 on record.
Notice is hereby given to you to appear in this Court either in person or through Counsel duly instructed or through some one authorized by law, to act for you in the above appeal at 10.30 am. in the forenoon on 14.02.2023 in case you intend to contest the appeal. If you fail to appear, the same will be dealt with, heard and decided in your absence.
Issued under my hand and the seal of this Court, this the **12th day of January, 2023.**
By Order of the Court
Sd/- Assistant Registrar